ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – కేంద్ర కారాగారం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా – **నెల్లి గణేష్, ఖైదీ నెంబర్.5873** – పెరోలు పై (30) రోజులు విడుదల మంజూరు ఉత్తర్వులు – జారీ చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.757 **తేది: 23.08.2021**

క్రింది వాటిని చూడండి :-

పర్యవేక్షణాధికారి, కేంద్ర కారాగారం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా, వారి లేఖ సంఖ్య సి.పి/వి.యెస్.పి /జె.ఆర్(డబ్లూ)/4386/2021, తేది.22.07.2021.

-000-

ఉత్తరువు :

నెల్లి గణేష్, ఖైదీ నెంబర్.5873, కేంద్ర కారాగారం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లాలో ఉంచిన ఖైదీకీ విధించిన ఖైదీ శిక్ష **తన కుటుంబ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకోనుటకు** ఒక నెల కాలం వరకు నిలిపి వేయాలని దరఖాస్తు చేసారు.

2. అందుచేత 1973, క్రిమినల్ ప్రొసీజరు కోడ్ (1974 లో 2 వ కేంద్రచట్టం) 432 వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, కేంద్ర కారాగారం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లాలో ఉంచిన – **నెల్లి గణేష్, ఖైదీ నెంబర్.5873** ఖైదీకి విధించిన ఖైదు శిక్షను అమలును క్రింది షరతులకు, అందుకు ఖైదీ అంగీకారానికి లోబడీ విడుదల తేది నుండి (30) రోజులు వరకు ఇందుమూలంగా నిలిపివేస్తున్నది.

(i) ఏ కారణాలను పురస్కరించుకొని పెరోలు పై విడుదల చేశారో ఆ కారణాలు అసత్యమైనవని కనుగొన్నట్లయితే పోలీసులు ఆ ఖైదీని నిర్బంధించి వెంటనే జైలుకు పంపాలి. అందు మీదట ఈ ఉత్తరువు రద్దు కావాలి, ఆంధ్ర ప్రదేశ్ జైళ్ళ మాన్యువల్ నిర్బంధించిన విధంగా ఖైదీని శిక్షించాలి.

(ii) ఖైదీ పెరోలు పై విడుదలైన కాలంలో **డోర్ నెంబర్.13-25, రాజస్తాస్ ఆఫీస్ ఎదురుగా, సబ్బవరం గ్రామం మరియు మండలం, విశాఖపట్నం జిల్లాలో** తన కుటుంబముతో నివసించాలి. ఈ ప్రాంతంపై, అధికార పరిధిగల పోలీసు స్టేషనుకు చెందిన సబ్–ఇన్స్పెక్టర్ నుండి స్పష్టమైన వ్రాత పూర్వక అనుమతి లేనిదే ఆ ప్రాంతపు హద్దులను దాటి వెళ్ళకూడదు.

(iii) ఖైదీ, పెరోలు కాలంలో ప్రతి రోజు 1965లో 8వ చట్టం 13 వ విభాగం క్రింద నియుమితులైన గ్రామ సహాయకుని ఎదుట స్వయంగా హాజరై,ఆయన సమక్షంలో తాను ప్రతిరోజు హాజరైనట్లు నిదర్శనంగా నిర్ణీత నమూనాలో సంతకం చేయాలి లేదా బొటన వ్రేలిముద్ర వేయాలి. ఖైదీ పెరోలు కాలంలో పోలీసు స్టేషను వున్నచోట నివసిస్తున్నట్లైతే, ఆ కాలంలో ప్రతిరోజు పోలీసు స్టేషనుకు హాజరై ప్రతి రోజు హాజరైనట్లు నిదర్శనంగా, నిర్ణీత నమూనాలో సంతకం చేయాలి లేదా బ్రొటనవ్రేలిముద్ర వేయాలి.

(iv) తత్కాలంలో అమలులోవున్న ఏ శాసనం క్రిందనైన శిక్షించదగు నేరాన్ని ఖైదీ చేయకూడదు.

(v) పేరుమోసి, చెడు నడవడికగల వారితో ఖైదీ సంబంధం పెట్టుకోకూడదు లేదా దుర్వ్యసన జీవితాన్ని గడపకూడదు.

(vi) ఖైదీ పార్టీ రాజకీయాల్లో పాల్గొనకూడదు. ఎట్టి రాజకీయ ప్రచారాన్ని చేయకూడదు.

(vii) కేంద్ర కారాగారం, విశాఖపట్నం, సూపరింటెండెంటు అవసరమైన **జామీను బాండ్లు** పొందిన తరువాత ఖైదీని విడుదల చేయాలి.

(viii) రాకపోకలకు అయ్యే ప్రయాణ ఖర్చులు ఖైదీయే భరించాలి.

(ద.త్రి.చూ)

(ix) పెరోలుపై విడుదలైన కాలం ముగియగానే కేంద్ర కారాగారం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా సూపరింటెండెంటుకు ఖైదీ తానె స్వయంగా లొంగిపోవాలి.

(x) ఖైదీ పెరోలు కాలంలో పైన పేర్కొన్న **(i)** నుండి **(ix)** వరకు గల షరతుల ఉల్లంఘనకు పాల్పడినట్లు కనుగొన్న సందర్భంలో పోలీసులు ఖైదీని నిర్భందించి, తిరిగి జైలుకు పంపాలి. అటు మీదట ఉత్తరువు రద్దు కావాలి. ఆంధ్రప్రదేశ్ జైళ్ళ నియమ సంవుటిలో నిబందించిన విధంగా ఖైదీని శిక్షించాలి.

(xi) ఖైదీ ఈ ఉత్తరువు జారీ అయిన తేదీ నుండి ఆరు మాసాల లోపల పెరోలును వినియోగించుకోనట్లైతే ఉత్తరువు దానంతటదే రద్దువుతుంది.

(xii) పెరోలు పొడగింపును మంజూరు చేయరాదు.

జైల్ సూపరింటెండెంటు సంబంధిచిన పోలీసు సూపరింటెండెంటుకు, స్థానిక పోలీసులకు ఈ విషయాన్ని గురించి తెలియజేస్తూ వెంటనే అవసరమైన చర్యతీసుకుని పెరోలు పై ఖైదీ విడుదల చేసేముందు ఆ ఖైదీకి పైన పేర్కొన్న షరతుల ప్రభావం గురించి వివరంగా వివరించాలి.

3. **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, విశాఖపట్నం సిటీ,** పైన పేర్కొన్న (1) వ షరతు విషయంలో సంబంధించిన స్థానిక పోలీసులను ఆదేశించి, పెరోలు పై విడుదల చేసిన కాలంలో ఖైదీపై సరైన నిఘా వేసి ఉంచాలి. పెరోలు కాలం ముగిసిన పిమ్మట ఖైదీ జైలుకురాక పోయినట్లయితే **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు** ఆ ఖైదీని నిర్భందించి మరల జైలుకు పంపాలి.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

గుడి విజయ కుమార్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(I/c)

ఈ క్రింది వారికీ :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, విశాఖపట్నం జిల్లా.

అదనపు జిల్లా ప్రొబేషను అధికారి,శ్రేణి-II, అనకాపల్లి విశాఖపట్నం జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబి తోట, దుర్గాపురం,

విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్.

//ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి